కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతు బజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 15, వంకాయ 25, బెండకాయ 45, పచ్చిమిర్చి 40, బజ్జీమిర్చి 28, కాకరకాయ 40, బీరకాయ 45, క్యాబేజీ 18, బీన్స్ 125, క్యారెట్ 33, గోబిపువ్వు 23, దొండకాయ 18, చిక్కుడుకాయ 75, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 17, క్యాప్సికం 55, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 23, కంద 55, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 33, ముల్లంగి 4-5, చిలగడదుంప 26, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 65, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



డల్లాస్‌లో బీఆర్‌ఎస్ రజతోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి

డల్లాస్ వేడుకల్లో వివేకానందనగర్ కార్పొరేటర్

హైదర్‌నగర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): అమెరికాలోని డల్లాస్‌లో బీఆర్‌ఎస్ రజతోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ వేడుకలకు జడ్పీ మాజీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలతో పాటు అమెరికాలో ఉంటున్న వారు కూడా కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని కార్పొరేటర్ రోజాదేవి చెప్పారు.

ఏసీపీని కలిసిన సాయిబాబు



ఏసీపీని సన్మానిస్తున్న సాయిబాబు చౌదరి

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఏసీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రవికిరణ్‌రెడ్డిని బీఆర్‌ఎస్ కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ అధ్యక్షుడు మందలపు సాయిబాబుచౌదరి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసీపీకి పూలబొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం ఇరువురు కాసేపు ఈ ప్రాంత పరిస్థితులపై చర్చించారు. కూకట్‌పల్లి ప్రాంతంలోని సంస్కృతి, సంప్రదాయాలను ఏసీపీకి వివరించినట్లు సాయిబాబు చౌదరి తెలిపారు.



రమేశ్‌ను సన్మానిస్తున్న ఆలయ అర్చకులు

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): భరత్‌నగర్‌లోని లక్ష్మీగోదా సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నాగిరెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రమేశ్‌ను ఆలయ అర్చకులు సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కల్యాణోత్సవంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



వేడుకలకు ముస్తాబైన సరస్వతి అమ్మవారి ఆలయం

నేటి నుంచి సరస్వతి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలు

భెల్‌కాలనీ, జూన్ 2(ఆంధ్రజ్యోతి): భెల్ కాలనీలోని వేంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో ఉన్న జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 5 వరకు మూడు రోజుల పాటు వేడుకలు నిర్వహించనున్నారు. మంగళవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన యాగశాలలో నిత్యహోమాలు, సరస్వతి మూలమంత్ర హోమం, బుధవారం మహాచండీ హోమం, లక్ష మల్లెల పూజ, మూలమంత్రహోమం తదితర విశేష పూజలను నిర్వహించనున్నారు. గురువారం విగ్రహం ప్రతిష్ఠించిన పర్వదినం సందర్భంగా విశేష పంచామృతాభిషేకం, కుంకుమార్చన, శ్రీసూక్త హోమం, సాయంత్రం సామూహిక సహస్రనామార్చన, హంసవాహనంపై అమ్మవారి ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి.

ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం





రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణరావు



రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



కూకట్‌పల్లి కోర్టులో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఏడీజే తిరుపతి



జాతీయ జెండాకు వందనం చేస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కూకట్‌పల్లి జోన్ బృందం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు కూడళ్లు, బస్తీలు, విద్యాలయాలు, సంక్షేమ సంఘాల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. తెలంగాణ ఏర్పడి 11ఏళ్లు అయిన సందర్భంగా మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. అవతరణ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు జాతీయ జెండాలు ఎగురవేసి రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారికి నివాళులర్పించారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

అమరుల త్యాగఫలమే తెలంగాణ: ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి: అమరవీరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ ఆవిర్భవించిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతీయ జెండా ఆవిష్కరించి ప్రొ.జయశంకర్‌కు నివాళులర్పించారు. తెలంగాణ కోసం కేసీఆర్ ప్రాణాలు పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. అన్ని రంగాల్లో తెలంగాణను కేసీఆర్ అభివృద్ధి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

- మూసాపేటలోని మోతినగర్‌లో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, బీజేపీ నాయకులు స్వామి, మనోహర్, విజయభవాని, రమేశ్, నాగరాజు, సతీశ్, మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, తిరుపతి, తుకారం, రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ: కేపీహెచ్‌బీ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జడ్సీ అపూర్వ్ చౌహాన్, కూకట్‌పల్లి కోర్టులో ఏడీజే తిరుపతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, తొమ్మిదో ఫేజ్‌లో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఇన్‌చార్జి శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్: అల్లాపూర్ డివిజన్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ సబీహాబేగం, బీఆర్‌ఎస్ కూకట్‌పల్లి మైనారిటీ సెల్ అధ్యక్షుడు గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షుడు అయిలయ్య, ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, వివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాస్‌రావు, గాయత్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనప్రియనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొండం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అల్లాపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

- రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ కూకట్‌పల్లి బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, పార్టీ నేతలు ఎల్లేశ్‌యాదవ్, ప్రకాశ్, భాస్కర్, వెంకటేశ్, కొండల్, మల్లేశ్, నర్సింహాచారి, సచిన్, యాదగిరి, వెంకటేశ్, బాణాల యాకయ్య, నరేష్, కన్రెమ్మ తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్: ఆల్విన్ కాలనీలో ఆవిర్భావ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్లు వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాసరావు, నాయకులు సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కాశీనాథ్ యాదవ్, ప్రభాకర్, రాజేష్ చంద్ర, అలీమున్నా, శేఖర్‌రెడ్డి, సీపీఐ జిల్లా నాయకుడు కృష్ణ పాల్గొన్నారు.



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న బీజేపీ కార్పొరేటర్ మహేందర్



జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న వేణు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కృష్ణ

వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింత మృతి

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- బాలానగర్ పీహెచ్‌సీ సందర్శన

కూకట్‌పల్లి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): వైద్యుల నిర్లక్ష్యంతోనే తల్లి, అప్పుడే పుట్టిన బిడ్డ మృతి చెందారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. బాలానగర్ పీహెచ్‌సీని సోమవారం ఎమ్మెల్యే సందర్శించి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో వైద్యులు లేకపోవడం, నర్సులు ఆపరేషన్ చేయడంతో వైద్యం వికటించి తల్లి, బిడ్డ మృతి చెందారని అన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రులలో నెలకు 90వరకు ప్రసవాలు చేసే వారని, వారికి కేసీఆర్ కిట్ అందించేవారమని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆసుపత్రుల్లో కనీస సదుపాయాలు కరువయ్యాయని ఎమ్మెల్యే ఆరోపించారు. కేపీహెచ్‌పీలో రూ.36కోట్లతో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసి టెండర్ల ప్రక్రియ ముగిసిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. అనంతరం ఆసుపత్రి సంఘటనపై డీఎంహెచ్‌వో ఉమాగౌరికి వివరించారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్ పీహెచ్‌సీలో బాలింత మృతికి గల వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి: గాంధీ

రాయదుర్గం, జూన్ 2(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఫ్లైఓవర్‌లు, అండర్‌పాస్‌లు, లింకురోడ్ల నిర్మాణం చేపట్టామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ నుంచి శిల్పా లేఔట్ స్టేజ్-2 కొండాపూర్ వైపు రూ.446.13 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను సోమవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, ఔటర్ రింగ్ రోడ్‌కు కనెక్టివిటీని మెరుగుపర్చడంతో పాటు గచ్చిబౌలి జంక్షన్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు వ్యూహాత్మక రహదారుల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఫ్లైఓవర్ నిర్మాణం తుది దశకు చేరుకుందన్నారు. త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు డీఈ హరీశ్, ఏఈ శివకృష్ణ, ట్రాఫిక్ సీఐ సురేశ్, నాయకులు గణేశ్ ముదిరాజ్, శ్రీనివాస్‌యాదవ్, జంగయ్యయాదవ్, సత్యనారాయణ, చాంద్ పాషా, శశాంక్, గణపతి, బస్వరాజు, ఖాసీం, ప్రభాకర్‌రెడ్డి, నగేశ్, బాబు, రాజేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ఫ్లైఓవర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

మియాపూర్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఓ ఇంట్లో చోరీ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హఫీజ్‌పేట్ మార్తాండ నగర్‌కు చెందిన శ్రీకాంత్.. అదే కాలనీకి చెందిన గజేంద్రసింగ్ ఇంట్లో చోరీ చేశాడు. మియాపూర్ పోలీసులు సోమవారం ఆల్విన్ కాలనీ చౌరస్తాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

ఎన్నికల హామీలు అమలు చేయాలి

గచ్చిబౌలి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని శేరిలింగంపల్లి సీపీఐ మండల కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి మసీదుబండ కమిటీ సభ్యుల సమావేశం ఇజ్జత్‌నగర్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి వెంటనే నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందని, నలాల్లో పూడిక తీయకపోవడంతో ప్రజలు ముంపు సమస్యను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ, వెంకటేశ్, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శరవేగంగా నల్లచెరువు సుందరీకరణ

- చెరువు సుందరీకరణకు రూ.9కోట్లు
- మార్చిలోనే వ్యర్థాల తొలగింపు
- ప్రస్తుతం పూడికతీత పనులు ప్రారంభం
- నల్లచెరువును సందర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని చెరువుల సుందరీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. చెరువుల పునర్జీవమే లక్ష్యంగా హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ పనులతో ప్రజల్లో మంచి స్పందన వస్తోంది. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, ఉద్యానవనాలు, విద్యుత్ దీపాలతో చెరువు నీటి నిల్వ ప్రదేశమే కాకుండా పర్యాటక ప్రాంతంగా మారనుంది. అందులో భాగంగా కూకట్‌పల్లి డివిజన్‌లో ఉన్న నల్ల చెరువు సుందరీకరణకు సుమారు రూ.9కోట్లు కేటాయించారు. ప్రస్తుతం చెరువు అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.

కొనసాగుతున్న పనులు

కూకట్‌పల్లిలోని నల్ల చెరువు సుందరీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇందు కోసం తొలుత చెరువులో ఉన్న వ్యర్థాలను బయటకు తొలగించే ప్రక్రియను మార్చిలోనే ప్రారంభించారు. చెరువుల్లో ఉన్న నీటిని మోటార్‌లతో బయటికి పంపించేశారు. నీటి తొలగింపుకు ఇరవై రోజుల సమయం పట్టింది. ప్రస్తుతం ప్రొక్లెయిన్లతో మట్టిని తొలగిస్తున్నారు. చెరువులో ఎక్కడా మురుగునీరు చేరకుండా పైపులైన్ ద్వారా ఖాజకుంట ఎస్టీపీకి తరలించి అక్కడ మురుగునీటిని శుద్ధిచేయించి చెరువులోకి పంపిస్తున్నారు. చెరువు వద్ద బతుకమ్మ ఘాట్, వాకింగ్ ట్రాక్, పార్కు ఏర్పాటు చేయనున్నారు. చెరువు సుందరీకరణ పనులపై స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల చెరువు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులకు పలు సూచనలు చేశారు. కూకట్‌పల్లికే తలమానికంగా నల్లచెరువును అభివృద్ధి చేస్తామని, త్వరలోనే చెరువు అభివృద్ధి పనులు పూర్తవుతాయని ఎమ్మెల్యే కృష్ణారావు చెప్పారు.



ప్రొక్లెయినర్‌తో నల్లచెరువులో మట్టిని తొలగిస్తున్న హైడ్రా అధికారులు



చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

వర్షపు నీరు నల్లచెరువులోకి వెళ్లేలా చర్యలు

శేషాద్రినగర్, రామయ్యనగర్‌తో పాటు పలు కాలనీలకు ఆనుకుని ఉండటంతో వర్షాకాలంలో ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఇళ్లకు నీళ్లు వెళ్లే అవకాశం ఉంది. సుందరీకరణ పనులో బాగంగా చెరువు సమీపంలో వరదనీరు ఎక్కడ నిల్వ లేకుండా ప్రతి బొట్టు చెరువులోకి వెళ్లేలా ప్రణాళికలు రూపొందించాం. కాలనీలో వరదనీరు రాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటాం. - నాగరాజు, ఇరిగేషన్ డీఈ


టోకెన్‌లు ఇస్తారనే ఆశతో రేషన్ షాపు ఎదుట వేచివున్న ప్రజలు

రేషన్ బియ్యం పంపిణీకి టోకెన్‌లు

- **కుత్బుల్లాపూర్‌లో అమలు చేస్తున్న ఓ డీలర్**
- **రోజుకు 30 మందికే ఇస్తున్న వైనం**

కుత్బుల్లాపూర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తుండగా కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని అంబేడ్కర్‌నగర్‌లో ఓ రేషన్ దుకాణం డీలర్ ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్నాడు. ప్రతిరోజూ 30 మందికే బియ్యం పంపిణీ చేస్తామంటున్నాడు. ఉదయం 9 గంటలకు దుకాణం వద్దకు వచ్చిన మొదటి 30 మందికే టోకెన్‌లు ఇస్తున్నాడు. తర్వాత వచ్చిన వారికి విషయం తెలియడంతో చేసేదేమీలేక వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. సంబంధిత అధికారులు డీలర్ అమలు చేస్తున్న పద్ధతిపై పరిశీలించి చర్యలు తీసుకోవాలని కార్డుదారులు కోరుతున్నారు.

టోకెన్‌ల పద్ధతి లేదు

ఈ విషయంపై పౌర సరఫరాల శాఖాధికారి కల్యాణ్‌ను వివరణ కోరగా.. రేషన్ బియ్యం తీసుకోవడానికి టోకెన్ పద్ధతి లేదన్నారు. రేషన్ షాపుకు వచ్చిన వారికి నిర్ణీత సమయం వరకు బియ్యం పంపిణీ చేయాలన్నారు. డీలర్లు ప్రజలను ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామన్నారు.


వేతన ఒప్పంద పత్రాన్ని కార్మికులకు అందజేస్తున్న యూనియన్ ప్రతినిధులు

రాశి ఎంటర్‌ప్రైజెస్ కార్మికులకు వేతన ఒప్పందం

షాపూర్‌నగర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని శ్రమశక్తి అవార్డు గ్రహీత, రాష్ట్ర కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నారు. సోమవారం జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలో గల రాశి ఎంటర్ ఎంటర్‌ప్రైజెస్‌లో కార్మికులకు వేతన ఒప్పందం చేశారు. షాపూర్‌నగర్‌లో తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో వేతన ఒప్పంద వివరాలను మదన్‌గౌడ్ వివరించారు. నెలకు రూ. 4,100 వేతనం ఉండగా దాన్ని రూ. 7 వేలకు పెంచుతూ ఒప్పందం జరిగింది. ప్రతీ నెల రెండు జతల యూనిఫామ్, నైట్‌షిఫ్ట్ అలవెన్స్‌ను రూ. 30 నుంచి రూ. 50కి పెంచారు. అటెండెన్స్ బోనస్ నెలకు రూ. 500లు పెంచారు. పబ్లిక్ హాలిడేస్, ఓవర్‌టైమ్‌కి డబుల్ జీతం ఇస్తారు. ఒప్పందంపై యూనియన్ ప్రతినిధులు, కార్మిక నాయకులు జాయింట్ కమిషన్ శ్యామ్‌సుందర్‌రెడ్డి సమక్షంలో సంతకాలు చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. సుభాష్, కె. రాంబాబు, యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


భగత్‌సింగ్‌నగర్‌లో మట్టి రోడ్డు

పన్నులు చెల్లిస్తున్నా మట్టిరోడ్డే దిక్కు

కుత్బుల్లాపూర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్, చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ శ్మశాన వాటిక ఎదురుగా గల వీధిలో మట్టి రోడ్డే ప్రజలకు దిక్కయింది. అన్ని పన్నులు చెల్లిస్తున్నా రోడ్డు వేయడం లేదని వాపోయారు. మట్టిరోడ్డుతోపాటు మధ్యలో డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు ఎత్తుగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, సీసీ రోడ్డు వేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.


రోడ్డుపై పారుతున్న మురుగునీరు

ఆరు నెలలుగా డ్రైనేజీ పైపులైన్ లీకేజీ

- **పట్టించుకోని అధికారులు**

కుత్బుల్లాపూర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్, చింతల్ సూర్య అపార్ట్‌మెంట్ ఎదురుగా ఆరు నెలలుగా భూగర్భ డ్రైనేజీ పైపులైన్ లీకవుతోంది. మురుగునీరు రోడ్డుపై పారుతుండడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఆరు నెలల నుంచి సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.


కుత్బుల్లాపూర్ గ్రామంలో సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కొలన్ హన్మంత్‌రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు


జయశంకర్‌కు నివాళులు అర్పిస్తున్న ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్


కైలాస్‌హిల్స్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న సీఐ నర్సింహ



ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేశారు.

కుత్బుల్లాపూర్ జోన్ బృందం (ఆంధ్రజ్యోతి)


గండిమైసమ్మ చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు


మేడ్చల్ జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది


ప్రగతినగర్‌లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు


రంగారెడ్డినగర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్, నాయకులు తదితరులు


షాపూర్‌నగర్‌లో బీజేపీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి తదితరులు


బౌరంపేటలో ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న అధ్యక్షుడు మిద్దెల బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అనబోయిన వెంకటేష్, డైరెక్టర్లు


ప్రగతినగర్‌లో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షుడు కామయ్య తదితరులు


సుభాష్‌చంద్రబోస్ నగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం

- **అధికారులు సీజ్ చేసినా.. పరదాల చాటున పనులు**
- **ఆస్పత్రి ఏర్పాటు.. ప్రారంభించేందుకు సిద్ధం**

కుత్బుల్లాపూర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. నిబంధనలు పాటించని వారిపై పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు చర్యలు తీసుకుంటున్నా పట్టించుకోవడం లేదు. చింతల్‌లో సర్వే నంబర్ 226లోని ఇంటి నెంబర్ 6-179/1,2 ప్లాటులో జీ+2 రెసిడెన్షియల్ అనుమతి తీసుకున్న యజమాని సెల్లార్‌తో పాటు జీ+3 కమర్షియల్ నిర్మాణం చేపట్టాడు. పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు 2024లో రెండుసార్లు కూల్చివేశారు. కొందరు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకుల అండతో నిర్మాణం పూర్తి చేయడంతో ఉన్నతాధికారుల సూచన మేరకు అధికారులు భవనాన్ని సీజ్ చేశారు. బయట జీహెచ్‌ఎంసీ బోర్డు ఏర్పాటు చేయడంతో పరదాల చాటున నిర్మాణం పూర్తి చేశారు. ప్రస్తుతం సదరు భవనంలో ఆర్ఎన్‌సీ ఆస్పత్రి పేరుతో బోర్డు ఏర్పాటు చేసి ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు.

రెసిడెన్షియల్‌కు అనుమతి తీసుకొని ఆస్పత్రి ఏర్పాటు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాన్ని కూల్చివేసి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


భవనానికి అధికారులు అంటించిన నోటీసు (ఫైల్)

ఉన్నతాధికారుల సూచన మేరకు చర్యలు

ఈ విషయంపై కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా.. నిబంధనలు పాటించకపోవడంతో గతంలో కూల్చివేతలు చేపట్టడంతో పాటు భవనాన్ని సీజ్ చేశామని తెలిపారు. కమర్షియల్ నిర్మాణం చేపట్టడంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఉన్నతాధికారుల సూచన మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



ఏర్పాటు చేసిన ఆస్పత్రి భవనం

ఇద్దరు పాత నేరస్థుల అరెస్ట్

- **రూ. 12 లక్షల విలువగల 10 వాహనాలు స్వాధీనం**



స్వాధీనం చేసుకున్న వాహనాలు, వివరాలు వెల్లడిస్తున్న అడిషనల్ డీసీపీ సత్యనారాయణ

జీడిమెట్ల, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పార్క్ చేసిన వాహనాలను దొంగిలించి తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు పాత నేరస్థులను జీడిమెట్ల, బాలానగర్ సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 12 లక్షల విలువ చేసే 10 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ డీసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడిషనల్ డీసీపీ సత్యనారాయణ వివరాలు వెల్లడించారు.

జీడిమెట్ల సాయిబాబానగర్‌కు చెందిన నక్కా శ్రీనివాస్(32), బౌరంపేట్ నివాసి మహ్మద్ సోహెబ్(26) స్నేహితులు. జల్సాలకు అలవాటు పడిన వీరు 2014 నుంచి పార్క్ చేసిన వాహనాలను దొంగిలించి విక్రయించి సొమ్ముచేసుకుంటున్నారు. గతంలో జైలుకెళ్లొచ్చినా వారిలో మార్పు రాలేదు. సోమవారం అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారించగా నేరాలు చేస్తున్నట్లు అంగీకరించారు. నిందితుల నుంచి కారు, ఎనిమిది ద్విచక్రవాహనాలు, అశోక్ లేల్యాండ్ గూడ్స్ వాహనం స్వాధీనం చేసుకున్నారు. నిందితులు జీడిమెట్ల, సూరారం, పేట్‌బషీరాబాద్, నేరేడ్‌మెట్, కుషాయిగూడ, శామీర్‌పేటలో దొంగతనాలకు పాల్పడ్డారు. నిందితులిద్దరినీ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఏసీపీ పి. నరేష్‌రెడ్డి, సీఐ గడ్డం మల్లేష్, డీఐ కనకయ్య, సీసీఎస్ సీఐ సోమయ్య, ఎస్ఐలు గిరీష్, ఎస్. శ్యాంబాబు పాల్గొన్నారు.


ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జేకే శేఖర్ యాదవ్ తదితరులు

సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయిస్తా

- **ఎంపీ ఈటల రాజేందర్**

జీడిమెట్ల, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ మేరకు నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు జేకే శేఖర్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి ఎంపీకి వినతిపత్రం అందజేశారు. అనేక బస్తీలు, కాలనీల్లో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.

ఆనంద్‌ను పరామర్శించిన కార్పొరేటర్

పేట్‌బషీరాబాద్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రంగారెడ్డినగర్ డివిజన్ మారుతీనగర్ కాలనీకి చెందిన సీనియర్ నాయకుడు ఆనంద్‌ను కార్పొరేటర్ బి. విజయ్‌శేఖర్‌గౌడ్ సోమవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మారుతీనగర్, నందానగర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్తీక్‌గౌడ్, సతీష్, బాలునేత, వేణుమాధవ్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల, కళాశాలలో

ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

బోరబండ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర బాలుర, బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని బాలుర కళాశాల ప్రిన్సిపాల్ గోపిశెట్టి రమణమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లిష్, సాంఘికశాస్త్రం, గణితం, వృక్షశాస్త్రం, జీవశాస్త్రం, భౌతిక-రసాయన శాస్త్రాలు, పీఈటీ (వ్యాయామ), స్కావెంజర్, స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 7330908473, 9618249353 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.


కార్యక్రమానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి

పట్టణ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

పేట్‌బషీరాబాద్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పట్టణ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కొంపల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారి ఎ. చంద్రమోహన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రైజింగ్ 2047 కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు 10వ తేదీ వరకు నిర్వహించే 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని కమిషనర్ ఎస్. కృష్ణారెడ్డితో కలిసి సోమవారం కొంపల్లి మున్సిపల్‌లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాల్లో శుభ్రత, ఆరోగ్యం, పర్యావరణం పరిరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు సూచనలు చేశారు. అనంతరం ఫంక్షన్‌హాల్ నుంచి కొంపల్లి సెంట్రల్ పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులు, స్థానిక నాయకులు, సీనియర్ సిటిజన్స్ యూత్ సభ్యులతో మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేయించారు. అంతకముందు మున్సిపల్ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎ.చంద్రమోహన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటేశం, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గాంధీ


జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి


అమరవీరులకు నివాళులర్పించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు


అంబేడ్కర్ వర్సిటీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి

ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

మియాపూర్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఎంతోమంది అమరవీరుల త్యాగఫలమే మనం అనుభవిస్తున్న ప్రత్యేక రాష్ట్రమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు మంజులారఘునాథ్‌రెడ్డి, రాగం నాగేందర్‌యాదవ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్‌గౌడ్‌లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకునే రోజు అన్నారు. అమరుల త్యాగాల ఫలితంతో సాధించుకున్న రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

చందానగర్ సర్కిల్ కార్యాలయంలో..

మియాపూర్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఎంతోమంది అమరుల త్యాగఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి అన్నారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు పోరాటాలు రాష్ట్రాన్ని సాధించుకున్నారన్నారు.

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో..

గచ్చిబౌలి, జూన్ 2(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో రాష్ట్రావతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు జోనల్ కమిషనర్ హేమంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపకమిషనర్ ప్రశాంతి, ఇతర అధికారులు, సిబ్బంది, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వెంకారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

భారతీనగర్ డివిజన్‌లో..

ఖేల్‌కాలనీ, జూన్ 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీ పరిసర ప్రాంతాల్లో అట్టహాసంగా నిర్వహించారు. భారతీనగర్ డివిజన్ పరిధిలో ని పలు కాలనీల అసోసియేషన్ కార్యాలయాలు, పాఠశాలలు, వార్డు కార్యాలయాల్లో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అలుపెరుగని పోరాటం సాగించిందని, మజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన దీక్ష ఫలితంగానే రాష్ట్ర సాధన సాధ్యమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్, యాదాద్రి పుణ్యక్షేత్రం అభివృద్ధి, 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు, సచివాలయ నిర్మాణం జరిగాయన్నారు. కేసీఆర్ పాలనలో విద్యుత్, తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు.

ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్లలో..

హైదర్‌నగర్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్ల కార్పొరేటర్లు వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్లు మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాలు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాటాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం అవతరించిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలకు సంక్షేమ పాలన అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కాశినాథ్ యాదవ్, ప్రభాకర్, రాజేష్‌చంద్ర, పోశెట్టిగౌడ్, అలీమున్నా, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో..

హైదరాబాద్ సిటీ, జూన్ 2(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ప్రొ.ఘంటా చక్రపాణి జూబ్లీహిల్స్‌లోని విశ్వవిద్యాలయ ప్రాంగణంలో సోమవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటులో భాగస్వాములైన అమరవీరుల త్యాగాలను ప్రజలు మర్చిపోరన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ సిబ్బంది మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.ఎల్. విజయకృష్ణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ప్రొ.పుష్పాచక్రపాణి, డీన్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీజీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో..

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని అన్ని కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డైరెక్టర్లు డా.నరసింహులు, సాయిబాబా, సుధా మాధురి, సీవీఓ కె.నారాయణ, చీఫ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.


టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సీఎండీ ముషారఫ్ ఫరూఖీ


చందానగర్ సర్కిల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అధికారులు


శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి బెలూన్‌లను ఎగురవేస్తున్న అధికారులు


సమతానగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కృస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


వేడుకలకు ముస్తాబైన సరస్వతి అమ్మవారి ఆలయం

నేటి నుంచి సరస్వతి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలు

ఖేల్‌కాలనీ, జూన్ 2(ఆంధ్రజ్యోతి): బెల్ కాలనీలోని వేంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో ఉన్న జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 5 వరకు మూడు రోజుల పాటు వేడుకలు నిర్వహించనున్నారు. మంగళవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన యాగశాలలో నిత్యహోమాలు, సరస్వతి మూలమంత్ర హోమం, బుధవారం మహాచండీ హోమం, లక్ష మల్లెల పూజ, మూలమంత్రహోమం తదితర విశేష పూజలను నిర్వహించనున్నారు. గురువారం విగ్రహం ప్రతిష్ఠించిన పర్వదినం సందర్భంగా విశేష పంచామృతాభిషేకం, కుంకుమార్చన, శ్రీసూక్త, హోమం, సాయంత్రం సామూహిక సహస్రనామార్చన, హంసవాహనంపై అమ్మవారి ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి.



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

ఎన్నికల హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

గచ్చిబౌలి, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని శేరిలింగంపల్లి సీపీఐ మండల కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి మసీదుబండ కమిటీ సభ్యుల సమావేశం ఇజ్జత్‌నగర్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి వెంటనే నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందని, నలాల్లో పూడిక తీయకపోవడంతో ప్రజలు ముంపు సమస్యను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ; వెంకటేశ్, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

మియాపూర్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఓ ఇంట్లో చోరీ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హఫీజ్‌పేట్ మార్తాండనగర్‌కు చెందిన శ్రీకాంత్ అదే కాలనీకి చెందిన గజేంద్రసింగ్ ఇంట్లో చోరీ చేశాడు. మియాపూర్ పోలీసులు సోమవారం ఆల్విన్‌కాలనీ చౌరస్తాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


ఫ్లైఓవర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

రాయదుర్గం, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఐటీ నియోజకవర్గంగా పేరుగాంచిన శేరిలింగంపల్లిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఫ్లైఓవర్‌లు, అండర్‌పాస్‌లు, లింకురోడ్ల నిర్మాణం చేపట్టామని ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ నుంచి శిల్పా లేఔట్ స్టేజ్-2 కొండాపూర్ వైపు రూ.446.13 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను త్వరలో ప్రారంభించనున్న క్రమంలో సోమవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ఔటర్ రింగ్ రోడ్‌కు కనెక్టివిటీని మెరుగుపర్చడంతో పాటు గచ్చిబౌలి జంక్షన్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు వ్యూహాత్మక రహదారుల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఫ్లైఓవర్ నిర్మాణం తుది దశకు చేరుకుందన్నారు. త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ ఫ్లైఓవర్‌తో గచ్చిబౌలి జంక్షన్‌లో రద్దీ తగ్గుతుందని, హైటెక్ సిటీ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ల మధ్య వారధిగా నిలుస్తుందన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు డీఈ హరీష్, ఏఈ శివకృష్ణ, ట్రాఫిక్ సీఐ సురేష్, నాయకులు గణేష్‌ముదిరాజు, శ్రీనివాస్‌యాదవ్, జంగయ్యయాదవ్, సత్యనారాయణ, చాంద్ పాషా, శశాంక్, గణపతి, బస్వరాజు, ఖాసీం, ప్రభాకర్‌రెడ్డి, నగేష్, బాబు, రాజేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ గృహకల్పలో బారులుతీరిన రేషన్‌కార్డుదారులు

మూడు నెలల రేషన్ పంపిణీ ప్రారంభం

చందానగర్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): రేషన్ లబ్ధిదారులకు మూడు నెలల బియ్యం ఒకేసారి అందించే కార్యక్రమం శేరిలింగంపల్లిలో మొదలైంది. సోమవారం రేషన్ దుకాణాల వద్ద ఉదయం నుంచే లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో బారులుతీరారు. మూడు నెలల రేషన్ కోసం లబ్ధిదారులు మూడుసార్లు బయోమెట్రిక్ వేస్తేనే బియ్యం తీసుకునే అవకాశం ఉంది. ఈ విధానంతో కొంతమేర ఆలస్యమవుతుందని డీలర్లు చెబుతున్నారు.

డల్లాస్‌లో బీఆర్ఎస్ రజతోత్సవాలు


అమెరికాలోని డల్లాస్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతితో కలిసి వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొన్నారు.

- హైదర్‌నగర్, జూన్ 2(ఆంధ్రజ్యోతి)



కార్మికులకు ఇవ్వకుండా వృథాగా పడేసిన పరికరాలు

వృథాగా పారిశుధ్య పరికరాలు

గచ్చిబౌలి, జూన్ 2(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు విధి నిర్వహణలో వాడాల్సిన పనిముట్లు గత సంవత్సర కాలంగా వృథాగా పడిఉన్నాయి. దీంతో ఆ పరికరాలు తుప్పుపట్టి పోయాయి. వాటిని కార్మికులకు ఇవ్వకుండా ఇలా వృథా చేయడం పట్ల ప్రజలు, కార్మికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, పనిముట్లను తమకు ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు.


రమేశ్‌ను సన్మానిస్తున్న ఆలయ అర్చకులు

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): భరత్‌నగర్‌లోని లక్ష్మీగోదా సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నాగిరెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రమేశ్‌ను ఆలయ అర్చకులు సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కల్యాణోత్సవంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నివాళి


వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాషిపాక యాదగిరి ఆధ్వర్యంలో వివేకానందనగర్‌లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

- హైదర్‌నగర్, జూన్ 2(ఆంధ్రజ్యోతి)

రన్నింగ్ కారులో మంటలు


ప్రమాదంలో దగ్ధమైన కారు

రాయదుర్గం, జూన్ 2(ఆంధ్రజ్యోతి): బయో డైవర్సిటీ నుంచి గచ్చిబౌలి వైపు వెళ్తున్న టయోటా కామెరిన్ హైబ్రిడ్ కారులో మంటలు అంటుకొని కారు పూర్తిగా కాలిపోయింది. కారు బయోడైవర్సిటీ నుంచి గచ్చిబౌలి వైపు వెళుతుండగా సైబరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు ఈ సంఘటన సోమవారం రాత్రి 9.30 గంటల సమయంలో జరిగింది. ప్రమాదవశాత్తు ఇంజన్‌లో మంటలు చెలరేగాయి. కారులో ఇద్దరు వ్యక్తులు ఉండగా ఎవరికీ గాయాలు కాలేదు. మాదాపూర్ ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్‌తో అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు.